## క్లుప్తంగా

### వైభవంగా లక్ష తులసీ దళార్చన



లక్షతులసీ దళార్చనతో చెన్నకేశవ స్వామి మూలవిరాట్

**వేటపాలెం:** స్థానిక ఒన్‌వే రోడ్డులోగల చెన్నకేశవ స్వామ దేవస్థానంలో ద్వితీయ వార్షిక లక్ష తుసీ దళార్చన మహోత్సవం బుధవారం వైభవంగా నిర్వ హించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. అనంతరం స్వామి వారి శోభాయాత్ర జరిగింది. ఆలయ ప్రాంగణంలో మహా సుదర్శన యాగం నిర్వహించారు. గురువారం స్వామివారికి శాంతి కళ్యాణ మహోత్సవం నిర్వహించ నున్నట్లు పురోహితులు తెలిపారు.

### లైబ్రరీ ప్రారంభోత్సవానికి ఆహ్వానం



మేదరమెట్లలో ఎంపీ వైవీ సుబ్బారెడ్డికి ఆహ్వానం పలుకుతున్న స్థానిక నాయకులు

**మేదరమెట్ల:** కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల మార్కెట్ యార్డు ఆవరణలో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీ ప్రారంభోత్సవం ఈనెల 9వ తేదీన నిర్వహించనున్నట్లు స్థానిక నాయకులు తెలిపారు. రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ బుధవారం ఆయన్ను స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు కలిసి ఆహ్వానం పలికారు. ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కోయి అంకారావు, పోకూరి హనుమంతరావు, బొనిగల మధు, బాష ఉన్నారు.

### కోటప్పకొండకు 45 బస్సులు

**చీరాల అర్బన్:** మహాశివరాత్రి సందర్భంగా కొటప్పకొండకు చీరాల ఆర్టీసీ డిపో నుంచి 45 బస్సులను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ జె.శ్యామల బుధవారం తెలిపారు. కోటప్పకొండకు చీరాల ఆర్టీసీ బస్టాండ్ నుంచి ప్రతి 10 నిమిషాలకు ఒక బస్సును ఏర్పాటు చేశామన్నారు. అలానే చినగంజాం దగ్గర గల సోపిరాలకు నాలుగు బస్సులు ఏర్పాటు చేశామని.. ప్రయాణికులు ఈ అకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


### ఇంటింటికీ కార్పొరేట్ వైద్యం

**బల్లికురవ:** ప్రభుత్వం పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తుందని ప్రతి ఒక్కరూ సద్వినియో పరుచుకుని ఆరోగ్యంగా జీవించాలని గుంటుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారులు రమీజ్ అహమ్మద్, రవితేజ కోరారు. బుధవారం కొప్పరపాలెం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత క్యాంపు నిర్వహించారు.

### పంట నష్టపరిహారం అందజేత

**మేదరమెట్ల:** గత ఏడాది మిచౌంగ్ తుఫాను కారణంగా దెబ్బతిన్న వ్యవసాయ, ఉద్యానవన పంటలకు రూ.98 లక్షలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బుధవారం బటన్ నొక్కి రైతుల ఖాతాల్లోకి జమ చేశారు. ఈమేరకు కొరిశపాడు మండల వ్యవసాయాధికారి ఏ.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 658 హెక్టార్లకు గాను మొత్తం రైతులు 1398 మందికి రూ.98 లక్షల (ఇన్‌పుట్ సబ్సిడీ) నష్టపరిహారం అందించారన్నారు.

### అధికారులు సమన్వయంతో పనిచేయాలి



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

**అద్దంకి రూరల్:** ప్రజా సమస్యల పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ అవిశెన జ్యోతి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సత్యనారాయణ అధ్యక్షత నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

### రెండు మోటారు బైక్‌లు ఢీ.. ఐదుగురికి గాయాలు

**మేదరమెట్ల:** కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల పైలాన్ సమీపంలో రెండు మోటారు బైకులు ఢీ కొన్న సంఘటన బుధవారం జరిగింది. పల్నాడు జిల్లా మాచవరం గ్రామానికి చెందిన కొల్లూరి హుస్సేన్, ఆర్.విద్యాసాగర్ మేదరమెట్ల వైపు నుంచి చిలకలూరి పేటకు మోటారు బైకుపై వెళుతున్నారు. అదే దారిలో మరో ముగ్గురు వ్యక్తులు మోటారు బైకుపై వస్తూ ముందు వెళుతున్న బైకును ఢీ కొన్నారు. దీంతో రెండు బైకులపై ఉన్న ఐదుగురు వ్యక్తులకు రక్తగాయాలు కాగా 108 వాహనంలో అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# దమ్మున్న నాయకుడు సీఎం జగన్

- మంచి జరిగితేనే ఓటేయ్యండి అని అడిగే నేత
- నియోజకవర్గ సమన్వయకర్త యడం బాలాజీ



ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలను లబ్ధిదారులకు అందిస్తున్న యడం బాలాజీ

**యద్దనపూడి:** సంక్షేమ పథకాలతో మీకు మేలు జరిగితేనే నాకు ఓటేయ్యండి అని అడిగే దమ్మున్న నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పర్చూరు వైఎస్సార్ సీపీ సమన్వయకర్త యడం బాలాజీ అన్నారు. బుధవారం పోలూరు, తనుబొద్దివారిపాలెంలో సచివాలయాలు, రైతుభరోసా కేంద్రం, విలేజ్ హెల్త్‌క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఇప్పటి వరకు ఎక్కడా లేని విధంగా జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థను తీసుకువచ్చిందన్నారు. అవినీతికి, వివక్షకు తావులేకుండా ప్రజలకు ప్రజా పరిపాలన మరింత చేరువ కావాలనే ప్రధాన ఉద్దేశంతో ఈ వ్యవస్థకు శ్రీకారం చుట్టారన్నారు.

తద్వారా 35 ప్రభుత్వ శాఖలకు సంబంధించి 500 కు పైగా సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎన్నికలు వస్తున్నాయని ఓటర్లకు ఎర వేసేందుకు టీడీపీ–జనసేన ప్రయత్నిస్తున్నాయని వారి ప్రలోభాలకు లొంగిపోవద్దన్నారు. పొరపాటు జరిగితే మరో ఐదు సంవత్సరాలు అంధకారంలోకి వెళ్లినట్లేనన్నారు. అనంతరం లబ్ధిదారులకు పూర్తి హక్కులతో ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసిన ఇంటి పట్టాలను అందజేశారు. ఏడీఏ మోహన్‌రావు, ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ డీఈ వై.భూషణ్, ఏఈ సురేష్, వైద్యాధికారి శ్రీహర్ష, బాపట్ల పార్లమెంటరీ జిల్లా కార్యదర్శి తమ్మా అమ్మిరెడ్డి, సర్పంచ్‌లు చల్లా అన్నపూర్ణమ్మ, మున్నంగి వెంకాయమ్మ , గనిపిశెట్టి వెంకాయమ్మ, సన్నెబోయిన వెంకటప్పయ్య, ఎంపీటీసీ షేక్ ఖాసింవలి, వైఎస్సార్ సీపీ నాయకులు దొడ్డా రవి, గనిపిశెట్టి రామకృష్ణ, జంపాని కోటి, తనుబొద్ది వీరారెడ్డి, రామిరెడ్డి, కల్లం వెంకటరెడ్డి, చల్లా కోటిరెడ్డి, మున్నంగి బసివిరెడ్డి, చల్లా కోటిరెడ్డి, తనుబొద్ది మస్తాన్‌రెడ్డి, చిలుకూరి కృష్ణయ్య, తూబాటి బాలకృష్ణ, చెరుకూరి వేణు పాల్గొన్నారు.

**జగనన్నను గెలిపించుకోవడమే లక్ష్యం**

**పర్చూరు (చినగంజాం):** రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పారదర్శకమైన పాలన అందిస్తున్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో గెలిపించి తిరిగి ఆయనను ముఖ్యమంత్రిని చేసుకోవడమే అందరి లక్ష్యం కావాలని పర్చూరు నియోజక వర్గ సమన్వయ కర్త యడం బాలాజీ అన్నారు. పర్చూరు మండల పార్టీ కన్వీనర్ కఠారి అప్పారావు అధ్యక్షతన బుధవారం మండలంలోని నూతలపాడు గ్రామంలోని కన్యకాపరమేశ్వరీ అమ్మవారి కళ్యాణ మండపంలో ఆత్మీయ సమావేశంలో నిర్వహించారు. ముందుగా గ్రామంలో అంబేడ్కర్, దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో ఏ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టని విధంగా 33 సంక్షేమ పథకాలను ప్రకటించి వాటిని అమలు చేసి ప్రజలకు అందజేసిన గొప్ప మనసున్న వ్యక్తి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు భవనం రాజగోపాలరెడ్డిసర్పంచ్ చెన్నయ్య, బ్రహ్మారెడ్డి, యర్రం వెంకటరెడ్డి, శివారెడ్డి, మనుబోతు వెంకటరెడ్డి, షేక్ అల్లా, శ్రీను, వల్లభరెడ్డి నాగేంద్రరెడ్డి,సిర్రా శ్రీనివాసరెడ్డి, గాదె సురేష్ పాల్గొన్నారు.



నూతలపాడులో మాట్లాడుతున్న సమన్వయకర్త యడం బాలాజీ

# సమాజంలో మహిళల పాత్ర అపారం



బహుమతులు అందుకున్న అంగన్‌వాడీ కార్యకర్తలతో క్లబ్ సభ్యులు



యద్దనపూడి: మాట్లాడుతున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్



బల్లికురవలో సత్కారం అందుకుంటున్న ఎంపీపీ

**వేటపాలెం:** రైల్వే స్టేషన్ రోడ్డులోగల రోటరీ కమ్యూనిటీ హాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. రోటరీ అధ్యక్షుడు బట్టా మోహన్‌రావు మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పాత్ర ప్రధానమైందన్నారు. తల్లిదండ్రులు ఆడపిల్లలపై వివక్ష చూపవద్దని తెలిపారు. అన్ని రంగాల్లో పురుషులతో పాటు స్త్రీ సమానంగా రాణిస్తున్నారని గుర్తు చేశారు. ఏసీడీపీఓ సుచరిత మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడు నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్టువుతుందన్నారు. చీరాల ఇన్నర్‌వీల్ క్లబ్ చైర్మన్ ఐ. సుభాషిని మాట్లాడుతూ మహిళలు సంఘటితంగా ఉండి సమస్యల సాధన కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలకు మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. క్లబ్ కార్యదర్శి ఏవీ సురేష్, ప్రత్తి వెంకట సుబ్బారావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సజ్జా పుష్పవల్లి, సజ్జా లీలావతి, శేషమ్మ పాల్గొన్నారు.

**యద్దనపూడిలో...**

**యద్దనపూడి:** సమాజాభివృద్ధిలో మహిళలదే కీలక పాత్ర అని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సీహెచ్ సుజాత అన్నారు. బుధవారం మండలంలోని యద్దనపూడి, అనంతవరం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మహిళ దిన వారోత్సవాలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కుటుంబమే తొలి సంస్కరణాలయమని, ఆడ, మగ అనే వివక్షతను కుటుంబం నుంచే రూపుమాపాలన్నారు. సమాజంలో మగవారి కంటే ఆడవారే అన్ని రంగాల్లో ముందుంటున్నారని తల్లిదండ్రులు కూడా ఆడపిల్లలకు వారి అభిరుచికి అనుగుణంగా వారి భవిష్యత్ కల్పించే అవకాశం కల్పించాలని చెప్పారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు కె. విజయలక్ష్మి, నాగమ్మ, దేవరాణి, రమాదేవి, భూలక్ష్మి, తులసి, ఆయాలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.



మేదరమెట్లలో బాలికలకు అవగాహన కల్పిస్తున్న సీడీపీవో కృష్ణకుమారి

**మేదరమెట్లలో...**

**మేదరమెట్ల:** మహిళలు, బాలబాలికలు వారికి గల హక్కులు చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సీడీపీవో కృష్ణకుమారి పేర్కొన్నారు. మహిళా వారోత్సవాల్లో భాగంగా అంగన్‌వాడీల ఆధ్వర్యంలో కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల నాగార్జున స్కూల్‌లో బుధవారం అవగాహన సదస్సు జరిగింది. ఈ నెల 8వ తేదీ జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఈ సదస్సులు నిర్వహిస్తామని సీడీపీవో తెలిపారు. కిశోర బాలికలు అపరిచిత వ్యక్తులకు దూరంగా ఉండాలని ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా చూసుకోవాలని తెలిపారు. సూపర్‌వైజర్ అరుణకుమారి, టీచర్లు పాల్గొన్నారు.

**బల్లికురవలో...**

**బల్లికురవ:** జగనన్న పాలనలో మహిళలకు ఉద్యోగాలు, రాజకీయాల్లో రిజర్వేషన్‌లతో అగ్రస్థానం కల్పించారని బల్లికురవ ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి అన్నారు. బుధవారం బల్లికురవలో ఎంవీ ఫౌండేషన్ చే అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. గత ప్రభుత్వ పాలనలో వంటింటికి పరిమితమైన మహిళలు నేడు విద్యవంతులై అన్ని రంగాల్లో రాణించగలుగుతున్నారన్నారు. తహసీల్దార్ సుబ్రమణ్యం, వ్యవసాయాధికారి ఎస్‌వీపీ కుమారి, కేజీబీవీ ప్రిన్సిపాల్ కె. సరళకుమారి, పశు వైద్యాధికారి ఆర్. పావని కుమారి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సలోని, విజయకుమారి, ఈవోఆర్డీ దాసరి సుమతి, ఎంపీడీవో హనుమా రెడ్డి, ఎంవీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ హరిహరరెడ్డి పాల్గొన్నారు.

# ఉత్సాహంగా పోలురాధ ఎడ్ల పోటీలు

**చినగంజాం:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని సోపిరాల గ్రామంలో వేంచేసియున్న శ్రీ రామకోటేశ్వరాలయం ప్రాంగణంలో బుధవారం రాష్ట్ర స్థాయి ఒంగోలు జాతి నాటుబండి జూనియర్ పోలురాధా ఎడ్ల పోటీలను నిర్వహించారు. పోటీలను ఎంపీడీఓ యూబీ వరప్రసాద్, మాజీ నగర కర్పొరేషన్ కమిషనర్, శ్రీరామకోటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ టీఎస్సార్ ఆంజనేయులు ప్రారంభించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి సుమారు 15 జతల ఎడ్లు వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీలను నిర్వహించేందుకు భారీ ఫ్లడ్ లైట్లను ఏర్పాటు చేయగా బుధవారం రాత్రి వరకు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈటీపీఆర్డీ ఎన్. వేణుగోపాలకృష్ణమూర్తి, ఎంపీటీసీ ఆమంచి వెంకట సుబ్బారావు, మాజీ ఉప సర్పంచ్ ఏ. శ్రీరామకృష్ణ, విజయరావు రామసుబ్బారావు, తుమ్మలపెంట జయరావు, చెరుకూరి అంకమ్మ, చెరుకూరి పుల్లయ్య, బలభద్రుని పోలయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎడ్ల పోటీలను ప్రారంభిస్తున్న టీఎస్సార్ ఆంజనేయులు, ఎంపీడీఓ వరప్రసాద్

# విద్యార్థులకు అండగా సీకేఎస్ ఫౌండేషన్

**జె.పంగులూరు:** సీకేఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని పంగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 10 వ తరగతి విద్యార్థులకు మెటీరియల్ అందించారు. వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ బిజ్జం శ్రీనివాసరెడ్డి ప్యాడ్లు, పెన్నులు తదితర వస్తువులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ సీకేఎస్ ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు.

ప్రధానోపాధ్యాయులు రమాదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నిర్వాహకులు సీహెచ్ షడ్రక్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధం సభకు తరలిరండి



మాట్లాడుతున్న నియోజకవర్గ సమన్వయకర్త పానెం చిన హనిమి రెడ్డి

**సంతమాగులూరు (అద్దంకి రూరల్):** ఈనెల 10న నియోజకవర్గంలోని కొరిశపాడు మండలంలో నిర్వహించనున్న సిద్ధం బహిరంగ సభకు సంతమాగులూరు మండలం నుంచి వేలాదిగా తరలిరావాలని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి కోరారు. బుధవారం సంతమాగులూరులోని పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. భారీగా హాజరై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలవాలన్నారు.

# వైఎస్సార్ సీపీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం



ఆర్‌బీకే ప్రారంభిస్తున్న హనిమిరెడ్డి

**సంతమాగులూరు (అద్దంకి రూరల్):** సంక్షేమం, అభివృద్ధి వైఎస్సార్‌సీపీ తోనే సాధ్యమని అద్దంకి నియోజక వర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. బుధవారం రాత్రి సంతమాగులూరు మండలంలోని మామిళ్లపల్లి గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. చంద్రబాబునాయుడు తన 14 సంవత్సరాల పాలనలో ఒక్కటైనా చెప్పుకోదగిన మంచి పనిచేశారని హనిమిరెడ్డి ప్రశ్నించారు. హ్యాట్రిక్ కొట్టానని గొప్పలు చెప్పుకునే ఎమ్మెల్యే ఇక్కడ ఏమీ అభివృ. అద్దంకిని రాష్ట్రంలోనే అభివృద్ధిలో అగ్రభాగాన నిలుపుతానని హామీ ఇచ్చారు. మామిళ్లపల్లి ప్రజలు హనిమిరెడ్డికి బ్రహ్మరథంపట్టారు. దీనిలో భాగంగా వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం, గ్రామ సచివాలయంలో అదనపు గదిని, మహిళాడైరీని ప్రారంభించారు. ఈనెల 10 సిద్ధం సభకు ఊరువాడ తరలివచ్చి జగనన్నకు మద్దత్తు పలకాలన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పనకు కృషి



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఏఈఆర్వో నాసరయ్య, రెవెన్యూ అధికారులు

**చీరాల టౌన్:** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్వరలో జరగనున్న ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలను బుధవారం చీరాల తహసీల్దార్, అదనపు ఎన్నికల అధికారి కె.నాసరయ్య పరిశీలించారు. ఈపూరుపాలెం, తోటవారిపాలెం, పిట్టువారిపాలెం, దేవినూతల, గవినివారిపాలెం, కావూరివారిపాలెం గ్రామ పంచాయతీల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను ఏఈఆర్వో పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో వసతులైన విద్యుత్, మంచినీరు, వికలాంగులకు కావాల్సిన రెయిలింగ్ వంటి సౌకర్యాలను పరిశీలించారు. ఎన్నికలను ప్రశాంతకర వాతావరణంలో ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆర్ఐ శేఖర్, వీఆర్వోలు, రెవన్యూ సిబ్బంది ఉన్నారు.

# 375 మందికి వైద్య పరీక్షలు



కడవకుదురులో ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభిస్తున్న సర్పంచ్ శివకుమారి

**చినగంజాం:** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సంతరావూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని కడవకుదురు సచివాలయం 1లో బుధవారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జి. శివకుమారి వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. గ్రామంలోని గర్భిణులు, బాలింతలు, దీర్ఘకాల వ్యాధిగ్రస్తులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు మొత్తం 375 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి నెలకు సరిపడా మందులను ఉచితంగా అందజేశారు. ఇరువురినీ మెరుగైన వైద్యశాలలకు సిఫారసు చేశారు. వైద్యాధికారులు డాక్టర్ కె. కీర్తి సరోజ్, డాక్టర్ బి. నాగేంద్ర, కంటి వైద్యులు డాక్టర్ సుధాకర్‌లు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈఓపీఆర్డీ ఎన్. వేణుగోపాల కృష్ణమూర్తి, కార్యదర్శి సూర్యనారాయణ, హెల్త్ సూపర్ వైజర్ వెంకటరమణ, హెల్త్ విజిటర్ వరదానం, ఫార్మసిస్ట్ శ్రీలక్ష్మి, లాబ్ టెక్నీషియన్ సుధ, హెల్త్ అసిస్టెంట్ విజయప్రసన్న, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశలు పాల్గొన్నారు.

### శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం



పికెట్లు పరిశీలించి సూచనలిస్తున్న బాపట్ల డీఎస్పీ

**బల్లికురవ:** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీస్ శాఖ పనిచేస్తున్నట్లు బాపట్ల డీఎస్పీ సీహెచ్ మురళీకృష్ణ తెలిపారు. బుధవారం బల్లికురవ, సంతమాగులూరు మండలాల్లో పోలీంగ్ బూత్‌లు సమస్యాత్మక గ్రామాలు, పోలీస్ పికెట్లను రికార్డులను ఆయన పరిశీలించారు. ఎన్నికల్లో స్వేచ్ఛగా, ఎలాంటి ప్రలోభాలకు లోనవకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. శాంతిభద్రలకు విఘాతం కలిగిస్తే రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. కొత్త వ్యక్తులు గ్రామాల్లో తిరుగుతుంటే పోలీస్‌శాఖకు సమాచారం అందించాలన్నారు. సంతమాగులూరు సీఐ నరసింహారావు, బల్లికురవ, సంతమాగులూరు ఎస్సైలు పి. నాగశివారెడ్డి, సురేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### అక్రమాలకు పాల్పడితే చర్యలు

**చీరాల టౌన్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికీ రేషన్ సరుకుల పంపిణీ సక్రమంగా అందించకుంటే రేషన్ డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లపై చర్యలు తప్పవని తహసీల్దార్ కె.నాసయ్య హెచ్చరించారు. బుధవారం మండలంలోని గ్రామాలు, పట్టణంలోని పలువార్డుల్లో జరుగుతున్న రేషన్ సరుకుల పంపిణీ పరిశీలించారు. మున్సిపాలిటీ పరిధిలోని వైకుంఠపురం, పేరాల, హరిప్రసాద్‌నగర్ తదితర ప్రాంతాల్లో వాహనాల ద్వారా జరుగుతున్న రేషన్ సరుకులను పంపిణీ పరిశీలించారు. రేషన్ బియ్యానికి బదులు కార్డుదారులకు డబ్బులు ఇస్తే చర్యలు తప్పవన్నారు. ఆర్ఐ అర్జున్, వీఆర్వోలున్నారు.

### సామాజిక సేవలో యూనియన్ బ్యాంక్



మాట్లాడుతున్న బ్యాంక్ చీఫ్ మేనేజర్ అరుణ

**చినగంజాం:** సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు యూనియన్ బ్యాంక్ ముందుంటుందని బ్యాంక్ చీఫ్ మేనేజర్ ఆర్. అరుణ అన్నారు. బుధవారం స్థానిక కస్తూర్బా బాలికా విద్యాలయంలో రూ. 2 లక్షలతో నిర్మాణం చేసిన మరుగుదొడ్లను పరిశీలించారు. యూనియన్ బ్యాంక్ మేనేజర్ సాయని శ్రీనివాసరావు, మాజీ నగర కార్పొరేషన్ కమిషనర్ టీఎస్సార్ ఆంజనేయులు, కుర్రి రామ సుబ్బారావు, ప్రిన్సిపాల్ సుమాంజలి, సిబ్బంది పాల్గొన్నారు.

### ఎన్నికలకు సిద్ధం కావాలి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

**అద్దంకి రూరల్:** త్వరలో జరగనున్న ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని మండల వైఎస్సార్ సీపీ నాయకుడు పానెం శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం కొటికలపూడిలో మేము సిద్ధం, మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని నిర్వహించారు. బూత్ కన్వీనర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### శనగ పంట కోత ప్రయోగం విజయవంతం

**ఇంకొల్లు(చినగంజాం):** మండలంలోని దుద్దుకూరు, పూసపాడు గ్రామాలలో వ్యవసాయశాఖ అధికారులు పంటకోత యంత్రాలతో ప్రయోగాలు నిర్వహించారు. రెండు గ్రామాల్లో బుధవారం రబీ సీజన్‌లో సాగు చేసిన శనగ పంటను పరిశీలించారు. దుద్దుకూరులో రైతు షేక్ మదర్ సాహెబ్, పూసపాడులో కరణం రమేష్ అనే రైతుల పొలంలో శనగ పంట కోత ప్రయోగం నిర్వహించారు. గుంటూరు ఎస్ఎఫ్ఎస్ఓ అధికారి వి. రాజశేఖర్, ఏఎస్ఓ పుష్పలత, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు వనజ, భరత్, కిషోర్, అలెగ్జాండర్ ఎస్‌బీఐ ఇన్సూరెన్స్ ఏజంట్ అనిల్ పాల్గొన్నారు.

### వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ నియామకం

**జె.పంగులూరు:** మండల పరిధిలోని ముప్పవరంలో వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీలు నియమించినట్లు మండల కన్వీనర్ స్వయంపు హనుమంతురావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షునిగా లక్కి శెట్టి వీరాంజనేయులు నియమించగా, కమిటీ సభ్యులుగా రాయిపూడి కోటయ్య, వీరారెడ్డి, కృష్ణ తదితరులను నియమించారు. ఈ కమిటీ ద్వారా గ్రామంలో పార్టీ బలోపేతానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

### నేడు నాగండ్లలో అభివృద్ధి కార్యక్రమాలు

**ఇంకొల్లు (చినగంజాం):** మండలంలోని నాగండ్లలో గురువారం సాయంత్రం అంబేడ్కర్ విగ్రహం, వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహంతో పాటు, సచివాలయ భవనం ప్రారంభ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల పార్టీ కన్వీనర్ బండారు ప్రభాకరరావు తెలిపారు. నియోజకవర్గ సమన్వయకర్త యడం బాలాజీ, రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్, రాష్ట్ర ప్రభుత్వ మార్కెటింగ్ సహకారశాఖ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు.

### మద్యం సీసాలు స్వాధీనం

**కారంచేడు:** మండల కేంద్రమైన కారంచేడులో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో తమ సిబ్బందితో దాడి చేసి 10 క్వార్టర్ బాటిల్స్ మద్యం స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ కె. సురేష్ తెలిపారు. బుధవారం సాయంత్రం ఆయన గ్రామంలోని చెరువుకట్ట సమీపంలో ఒక వ్యక్తి అక్రమంగా మద్యం నిల్వ చేసి అమ్మకాలు చేస్తున్నాడని వచ్చిన సమాచారంతో దాడి చేశామన్నారు. అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తుంటే తమకు తెలియజేయాలని కోరారు.

### అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

**చీరాల టౌన్:** పంచాయతీల్లో అభివృద్ధి పనుల ను వేగవంతం చేయడంతో పాటు పారిశుద్ధ్య నిర్మూలన కోసం ప్రత్యేక కార్యక్రమాల ను సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీఓ శోభారాణి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మాట్లాడారు. పంచాయతీలకు కేటాయించిన నిధులను సక్రమంగా వినియోగించి రోజువారీగా సమస్యలు లేకుండా చేయాలన్నారు. ఈవోఆర్డీ బాపూజీ, పంచాయతీ కార్యదర్శులున్నారు.

### రేషన్ బియ్యం స్వాధీనం

**బల్లికురవ:** రేషన్‌షాపుల ద్వారా కార్డు దారులకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా విజిలెన్స్‌అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ ఆర్ వాసుదేవరావు బుధవారం తెల్లవారుజామున తనిఖీ చేసి.. వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు. గొర్రెపాడు గ్రామానికి చెందిన మక్కెన స్వాములు టాటా ఏస్ వాహనంలో డ్రైవర్ కె. రమేష్ సహకారంతో 90 బస్తాల రేషన్ బియ్యాన్ని గొర్రెపాడు గ్రామం నుంచి వినుకొండ వైపు తరలిస్తుండగా పట్టుకున్నారు. ఎస్సై పి. నాగశివారెడ్డి 6ఏ, క్రిమినల్ కేసులు నమోదు చేశారు.